క్లుప్తంగా

నేడు అర్ధగిరి క్షేత్రంలో పౌర్ణమి వేడుకలు

తవణంపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన అర్ధగిరి శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో గురువారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ పైమాఘం సురేంద్రరెడ్డి, ఇన్‌చార్జి ఈఓ హనుమంతురావు తెలిపారు. ఉదయం స్వామికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో స్వామికి సుదర్శన హోమం నిర్వహించారు. పౌర్ణమి వేడుకలను తిలకించడానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాదాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

డ్రైవర్ డే సంబరాలు



స్వీట్లు పంచిపెడుతున్న డిపో అధికారులు

చిత్తూరు రూరల్: నగరంలోని ఆర్టీసీ బస్టాండులో బుధవారం డిపో–2 అధికారులు డ్రైవర్ డేను ఘనంగా నిర్వహించారు. డిపో అధికారులు డ్రైవర్లకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం డ్రైవింగ్‌లో పాటించాల్సిన నియమ నిబంధనలను వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిపో మేనేజర్ అల్తాఫ్, హెడ్ క్లర్క్ జయరాం, ఏఓ యస్ శెట్టి పాల్గొన్నారు.

ఇంటర్ బోర్డు కమిషనర్‌కు వినతి పత్రం



ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ సౌరవ్ గౌర్‌ను కలిసిన ఉపాధ్యాయులు

యాదమరి: ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ సౌరవ్ గౌర్ బుధవారం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా మండలంలోని కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్ ఉపాధ్యాయులు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రం కేటాయించడం కోసం వినతి పత్రం అందజేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ మారుమూల గ్రామాలైన తెల్లరాళ్లపల్లె, గొందివాండ్ల నుంచి వచ్చే బాలిక విద్యార్థినుల కోసం కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రం మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. కార్యక్రమంలో దామోదర్‌రెడ్డి, కనకాచారి, భాస్కర్‌రెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి



నిరసన కార్యక్రమంలో మెడికల్ సిబ్బంది

చిత్తూరు రూరల్: వైద్య విభాగంలో పనిచేస్తున్న నర్సింగ్, పారామెడికల్, క్లాస్‌ఫోర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించేలా ప్రభుత్వం చొరవ చూపాలని ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్ కోరారు. చిత్తూరు నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి అత్యవసర విభాగం ఎదుట ఆ యూనియన్ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ ప్రధానమైన డిమాండ్లను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాధవరెడ్డి, జయచంద్ర, బిందు మాధవి, వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకు ప్రారంభోత్సవం



వాటర్ ట్యాంకును ప్రారంభిస్తున్న రంజని

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలం తుమ్మింద గ్రామంలో నూతన నిర్మించిన వాటర్ ట్యాంకులను బుధవారం వైస్ ఎంపీపీ రంజని ప్రారంభించారు. గ్రామస్తుల వినతి మేరకు వైస్ ఎంపీపీ చొరవ తీసుకుని గ్రామంలోని పలు వీధుల్లో సింటెక్స్ ట్యాంకులను నిర్మించారు. ఇందుకు ప్రభుత్వం రూ.3 లక్షలు మంజూరు చేసింది. ఈ మేరకు గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా తాగునీటి వసతిని కల్పించారు. కార్యక్రమంలో నాయకులు కుమార్, మణిబాబు, రాజేంద్ర, వెంకటేష్, బాబు, తులసి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్‌తో లాభాలు

నింద్ర: ఆయిల్ పామ్ తోటల సాగుతో అధిక దిగుబడులు, లాభాలు పొందవచ్చని జోనల్ మేనేజర్ మురళి తెలిపారు. బుధవారం మండలంలోని జీఎస్ కండ్రిగ గ్రామంలో 3ఎఫ్ ఆయిల్ పామ్ అయిల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. మురళి మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చని, కూలీల సమస్య ఉండదని, పంటను సులభంగా అమ్ముకోవచ్చని వివరించారు. రైతులకు 3ఎఫ్ ఆయిల్ పామ్ అయిల్ సంస్థ ప్రతినిధులు అందుబాటులో ఉంటూ సలహాలు అందిస్తారని తెలిపారు.

చిత్తూరు: టాస్ వేసి క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



పూతలపట్టు: మైదానంలో క్రీడా పతాకాలతో విద్యార్థినుల మార్చిఫాస్ట్



పూతలపట్టు: సాంస్కృతిక ప్రదర్శనలో విద్యార్థినులు



సంబరంగా ఆడుదాం ఆంధ్రా

- పూతలపట్టు, చిత్తూరులో నియోజకవర్గ స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం
- ప్రారంభోత్సవంలో పాల్గొన్న అధికారులు, నాయకులు
- హోరాహోరీగా జరిగిన క్రీడాపోటీలు

పూతలపట్టు: ఆడుదాం ఆంధ్రాలో భాగంగా నియోజకవర్గ స్థాయి పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండల స్థాయిలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులందరూ ఈ పోటీలకు హాజరయ్యారు. ఈ క్రీడాపోటీలను బుధవారం పూతలపట్టులో ఆర్డీఓ చిన్నయ్య, చిత్తూరులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. పూతలపట్టులో నిర్వహించిన క్రీడాపోటీలకు విశేష స్పందన లభించిందని వైఎస్సార్ సీపీ పెనుగొండ పరిశీలకులు తలపులపల్లె బాబురెడ్డి తెలిపారు. ఈ క్రీడాపోటీలను చిత్తూరు ఆర్డీఓ చిన్నయ్యతోపాటు బాబురెడ్డి ప్రారంభించారు. మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి, వాలీబాల్ కోర్టు వద్ద రిబ్బన్ కత్తిరించి క్రీడాపోటీలను ప్రారంభించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజలను, క్రీడాకారులను ఎంతో ఆకట్టుకున్నాయి. అనంతరం బాబురెడ్డి మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో క్రీడాకారులకు ప్రతిభ వుండి సరైన ప్రోత్సాహం లేక క్రీడా వేదికల్లో పాల్గొనలేకపోతుంటారు. అలాంటి వారు రాష్ట్ర స్థాయిలో రాణించాలనే దృక్పథంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. యువకులు మంచి ఉన్నత స్థాయిలో రాణించాలనే నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాల ద్వారా వారికి లబ్ధిని చేకూరుస్తోందని తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం గెలిచిన క్రీడాకారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేకాధికారి నరసింహులు, మండల ప్రత్యేకాధికారి జాన్‌విక్టర్, ఎంపీపీ కుమారి, వైస్ ఎంపీపీ ద్వారకనాథరెడ్డి, సీనియర్ నాయకులు రాజారత్నంరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జయచంద్రారెడ్డి, ఎంపీడీఓ గౌరి, మండల సచివాలయాల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ మాసిలామణి, తహసీల్దార్ విజయభాస్కర్, ఎంఈఓ కృష్ణారెడ్డి, షణ్ముగం, పీడీలు కృష్ణా, ఢిల్లీరాణి, ఏకాంత తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపొందిన జట్టు

నియోజకవర్గ స్థాయిలో మొదటి రోజున పూతలపట్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో క్రీడాపోటీలను నిర్వహించారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని ఐదు మండలాల పురుషులు, స్త్రీలు క్రీడాకారులకు వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించారు. అందులో వాలీబాల్(పురుషులు) ఫైనల్‌లో మొదటి స్థానంలో బంగారుపాళెం, రెండవ స్థానంలో తవణంపల్లి, మూడవ స్థానం యాదమరి జట్లు నిలిచాయి. కబడ్డీ (పురుషులు) విభాగంలో మొదటి స్థానం బంగారుపాళెం, రెండవ స్థానం ఐరాల, మూడవ స్థానం తవణంపల్లె జట్లు నిలిచాయి. కబడ్డీ (స్త్రీల) ఫైనల్ మ్యాచ్‌లో మొదటి స్థానం పూతలపట్టు, రెండవ స్థానం ఐరాల, మూడవ స్థానం యాదమరి జట్లు కైవసం చేసుకున్నాయి. విజేతలకు అప్పటికప్పుడే ట్రోఫీలు, మెడల్స్ అధికారులు అందజేశారు. రెండు క్రీడాపోటీల్లో మొదటి స్థానంలో గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీల్లో తలపడతారని ఎంపీడీఓ గౌరి తెలిపారు. నియోజకవర్గ క్రీడాపోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు మధ్యాహ్నం అధికారులు భోజన వసతులను అందజేశారు.



పూతలపట్టు: క్రీడా విజేతలతో అధికారులు, నాయకులు

నేడు క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలు

నియోజకవర్గ స్థాయిలో గురువారం జరబోయే క్రికెట్ పోటీలు మండలంలోని పోలవరం మైదానంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బుధవారంఓ ప్రకటనలో తెలిపారు. బ్యాడ్మింటన్ క్రీడా పోటీలు చిత్తూరులో మెసానిక్ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రెండు పోటీలు ఉదయం ప్రారంభం కానున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తప్పనిసరిగా ఉదయం 8.30 గంటలకే మైదానంలో ఉండాలని పేర్కొన్నారు.

క్రీడాకారులకు సర్కారు ప్రోత్సాహం

చిత్తూరు కలెక్టరేట్: గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడాపోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. జిల్లా కేంద్రంలోని మెసానికల్ మైదానంలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలను ఎమ్మెల్యేతో పాటు మేయర్ అముద ప్రారంభించారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ క్రీడాకారుల ప్రోత్సాహానికి ఏ ప్రభుత్వమూ గతంలో ఎన్నడూ ఇలాంటి పోటీలు నిర్వహించలేదని గుర్తుచేశారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రభుత్వమే పోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. పోటీల్లో క్రీడాస్ఫూర్తితో ఆడాలని చెప్పారు. మేయర్ అముద మాట్లాడుతూ యువతలో క్రీడా సక్తిని పెంపొందించి, క్రీడానైపుణ్యాలను వెలికి తీసేందుకు పోటీలు నిర్వహిస్తోందని చెప్పారు. అనంతరం పలు క్రీడలను ఎమ్మెల్యే, మేయర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీఓ బాలాజీ, పీడీ బాబు పాల్గొన్నారు.









పూతలపట్టు: జెడ్పీ హైస్కూల్ మైదానంలో రిబ్బన్ కట్ చేసి క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న అధికారులు, నాయకులు, కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు, చిత్తూరు: క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు, ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతున్న మహిళా క్రీడాకారులు

సీజనల్ నాయకులను నమ్మకండి

- నాపై విమర్శలను పట్టించుకోను
- ఆత్మీయ సమావేశంలో విజయానందరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త విజయానందరెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: ఎన్నికల సమయంలో వచ్చే సీజనల్ నాయకులను ప్రజలు నమ్మకండని వైఎస్సార్‌సీపీ చిత్తూరు నియోజకవర్గ సమన్వయకర్త విజయానందరెడ్డి తెలిపారు. స్థానిక డీఐరోడ్డులో బుధవారం నగరంలోని 39,40,41,42 డివిజన్ వాసులు, నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఇందులో మేయర్ అముద మాట్లాడుతూ, ప్రజలకు విజయానందరెడ్డి చేస్తున్న సేవలు వెలకట్టలేనివని మేయర్ అముద తెలిపారు. ఎవరైన కష్టాలో ఉన్నామని చెబితే ఆయన తన వంతుగా సాయం చేస్తున్నారని చెప్పారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ, కొందరు నాయకులు ప్రజల కష్టాలను నాలుగేళ్లుగా పట్టించుకోలేదని ఇప్పుడు ఎన్నికల వేళ కపట ప్రేమ చూపుతున్నారని చెప్పారు. వలసపక్షులు ఎన్నికల ముందు వచ్చి తర్వాత వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. నిత్యం ప్రజల్లో ఉంటూ సేవ చేస్తున్న తనపై వారు చేస్తున్న విమర్శలకు స్పందించనన్నారు. గత 40 ఏళ్లుగా చిత్తూరు అభివృద్ధి కుంటుపడిందన్నారు. నియోజకవర్గానికి పక్క రాష్ట్రాల నుంచి రోడ్డు కనెక్టివిటీ సౌకర్యం బాగుందన్నారు. పరిశ్రమలు, ఐటీ పార్కు ఏర్పాటుకు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. చిత్తూరుకు 16 కిలోమీటర్ల దూరంలో తన భాగస్వామ్యంతో ఏర్పాటవుతున్న ఐటీ పార్కు పనులు దాదాపు 80 శాతం పూర్తయినట్లు చెప్పారు. వీటి ద్వారా భవిష్యత్‌లో ప్రత్యక్ష, పరోక్షంగా 7వేల మందికి ఉపాధి లభించే అవకాశం ఉందన్నారు. నియోజకవర్గంలో 20 వేల మందికి ఉపాధి కల్పించడమే తన ధ్యేయమన్నారు. స్థానికంగా యూనివర్సిటీ ఏర్పాటు, ప్రభుత్వ ఆస్పత్రిలో సకల వసతుల కల్పనకు జగనన్న ఆశీస్సులతో కృషి చేస్తామన్నారు. రూ.200 జీతంలో జీవితాన్ని ప్రారంభించి అష్టకష్టాలు చవిచూసి పట్టుదలతో ఈ స్థాయికి వచ్చినట్లు గుర్తు చేసుకున్నారు. తన జీవితం తెరిచిన పుస్తకమని అందరికీ తెలుసన్నారు. పాలకుడిగా కాకుండా సేవకుడిగా పాలన అందించడానికి ప్రజల ఆశీసులు కావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్ రెడ్డి, కార్పొరేటర్లు గణేష్, శశి, రమణ, హరిణిరెడ్డి, మధురెడ్డి, నవీన్‌కుమార్, కో–ఆప్షన్ సభ్యులు ఆను, నాయకులు దినేష్‌రెడ్డి, వెంకట్, లోక, అన్బు, అంజలిరెడ్డి, కుమారస్వామిరెడ్డి, మనోజ్‌రెడ్డి, కేపీశ్రీధర్, అల్తాఫ్‌కౌసర్, శివ, ప్రసన్న, దీపక్ పాల్గొన్నారు.

శివరాత్రి బ్రహ్మోత్సవాలకు కొటేషన్లు ఆహ్వానం

బంగారుపాళెం: మండలంలోని మొగిలి శివాలయంలో 2024లో శివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వాహణకు సంబంధించి సామగ్రిని సమకూర్చేందుకు తక్కువ కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈఓ మునిరాజ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024 మార్చి 5 నుంచి 15వ తేదీ వరకు మొగిలిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేవాలయానికి సున్నం, రంగులు వేయడం, కరెంట్ డెకరేషన్, పందిళ్లు వేయడం, ఉత్సవాల సందర్భంగా మంగళవాయిద్యాలు, పూల అలంకరణ, ప్రభ అలంకరణ, పూలు, దండలు సరఫరా చేయడానికి తక్కువ కొటేషన్లను కోరుతున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లు కొటేషన్లను వారంలోపు దేవాలయ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. వివరాలకు ఈఓ కార్యాలయాన్ని సంప్రదించాలని ఈఓ కోరారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ రమేష్‌బాబు

బంగారుపాళెం: మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాఠశాలల్లో పిల్లలకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం వండిపెట్టాలని ఎంఈఓ–2 రమేష్‌బాబు అన్నారు. మండల కేంద్రంలోని దళితవాడలో బుధవారం ప్రాథమిక పాఠశాలను ఆయన తనిఖీ చేశారు. పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయుల ఫేషియల్ అటెండెన్స్, ఉపాధ్యాయుల హాజరు, పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారనే విషయాలపై ఆరా తీశారు. ప్రాథమిక స్థాయిలో పిల్లలకు అర్థం అయ్యేలా ఉపాధ్యాయులు బోధన చేయాలని అన్నారు. ప్రాథమిక విద్య పిల్లల భవిష్యత్తుకు పునాది అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా ఉందా లేదా అని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పెట్టే భోజనం పరిశుభ్రంగా, నాణ్యంగా ఉండాలని సూచించారు.

పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాట్ల పరిశీలన



ఏర్పాట్ల పరిశీలనలో కమిషనర్ అరుణ

చిత్తూరు అర్బన్: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్ పరేడ్ మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను కమిషనర్ అరుణ బుధవారం సాయంత్రం పరిశీలించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఇంజినీరింగ్, పారిశుధ్య విభాగం అధికారులు చేస్తున్న పనులను తనిఖీ చేసి సూచనలు అందించారు. పెయింటింగ్, మొబైల్ మరుగుదొడ్లు, తాగునీటి ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. మైదానంలో శుభ్రత పనులు పకడ్బందీగా చేపట్టాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. వేడుకలు జరిగే పరేడ్ మైదానంతో పాటు, పరిసర ప్రాంతాలు, ప్రధాన మార్గాల్లో పిచ్చి మొక్కలు పూర్తిస్థాయిలో తొలగించాలని ఆదేశించారు. గణతంత్ర వేడుకల నిర్వహణకు సంబంధించి నిర్దేశించిన పనులను సంబంధిత అధికారులు గురువారం మధ్యాహ్నం కల్లా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, ఎంహెచ్‌ఓ లోకేష్, డీఈ వెంకట ప్రసాద్, ఏఈలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, వార్డు కార్యదర్శులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

బంగారుపాళెం: మండలంలో అక్రమ మద్యం తరలింపు కేసులో పట్టుబడిన వాహనాలను గురువారం వేలం వేయనున్నట్లు సీఐ నాగరాజరావు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉదయం సెబ్ అధికారులు, పోలీసు అధికారుల ఆధ్వర్యంలో వాహనాలు వేలం వేయనున్నట్లు తెలిపారు. నాలుగు మోటరు సైకిళ్లు, ఒక కారు వేలం వేయనున్నట్లు చెప్పారు. వేలం పాటలో పాల్గొనదలచిన వారు డిపాజిట్ సొమ్ము చెల్లించి బహిరంగ వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

పశువ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పాలసముద్రం: పాడిపశువులకు వచ్చే వ్యాధులపై పశుపోషకులు అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారి భానుప్రసాద్ తెలిపారు. ఆయన బుధవారం శ్రీకావేరిరాజుపురం గ్రామ సచివాలయ ఆవరణలో శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ ఏసీఓ ఈ.మహేశ్వరెడ్డి ఆధ్వర్యంలో పాడి పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అందులో 35 పాడిపశువులకు వైద్య పరీక్షలు చేసి పిడుదు నివారణ మందులు పిచికారీ చేశారు. తక్కువ ధరకు కాల్షియం, మినరల్ మిక్చర్‌ను పాడిరైతులకు అందజేశారు. పాడిరైతులతో మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు. వారి సమస్యలు, అభిప్రాయాలు తెలుసుకున్నారు. గతంలో కురిసిన వర్షాలకు పాడి పశువులకు గాలికుంటు వ్యాధి ఎక్కువగా వస్తోందని, దీని బారిన పడకుండా ఉండేందుకు వాటికి టీకాలు వేయించాలని రైతులను కోరారు. కార్యక్రమంలో సూపరవైజర్ మారి, రీగన్, పాడి రైతులు పాల్గొన్నారు.

గ్రామీణులకు ఇంటివద్దే మెరుగైన వైద్యం



గుడిపాల: వైద్యసేవలు అందిస్తున్న డాక్టర్ అనూష

గుడిపాల: ఫ్యామిలీ డాక్టర్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని బొమ్మసముద్రం డాక్టర్ అనూష అన్నారు. మండలంలోని 197రామాపురం గ్రామంలో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. అనంతరం ఇంటివద్ద మంచాన పడ్డ రోగుల వద్దకు వెళ్లి వారికి కావాల్సిన వైద్య సేవలను అందజేశారు. గర్భిణులు, బాలింతలకు వైద్యసేవలు అందించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది సరస్వతి, దివ్య, శశి, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

ముట్టుకూరులో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

తవణంపల్లె: మండలంలోని ముట్టుకూరులో బుధవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సూచనలు, సలహాలిచ్చారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, మాత్రలు అందజేశారు. గర్భవతులు, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. గర్భవతులు రక్తహీనత రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆస్పత్రిలో ప్రసవం తల్లీబిడ్డకు శ్రేయస్కరం అన్నారు. కార్యక్రమంలో వైద్య బృందం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ పథకాలు అందాలి



ఆయుష్మాన్ భారత్ కార్డును అందజేస్తున్న సచేంద్రకుమార్ పట్నాయక్

ఐరాల: అర్హులైన లబ్ధిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేయాలని వికసిత్ భారత్ సంకల్ప యాత్ర జిల్లా ప్రత్యేక అధికారి, పరిశీలకులు సచేంద్రకుమార్ పట్నాయక్ పేర్కొన్నారు. మండలంలోని వడ్రంపల్లెలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఆయన పరిశీలించారు. సచేంద్రకుమార్ పట్నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహిస్తోందన్నారు. జిల్లాలో సంకల్ప యాత్ర సమర్థవంతంగా నిర్వహించడంపై అధికారులను అభినందించారు. చౌక దుకాణాన్ని పరిశీలించారు. సంకల్ప యాత్ర నోడల్ అధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనం ద్వారా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు వివరించడం, లబ్ధిదారుల స్పందన, ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కరించడం, అవకాశాలు వుండి లబ్ధి పొందని వారిని గర్తించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రత్యేక అధికారి జిల్లాలో ఇప్పటికే సంకల్ప యాత్రకు సంబంధించి మూడు సార్లు పర్యటించారన్నారు. ఆయన పర్యటనలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్రకు సంబంధించిన వాహనాలను ఉపయోగించి కార్యక్రమాన్ని మరింత వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారన్నారు. అనంతరం డీఆర్‌డీఏ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, ఐసీడీఎస్, పౌరసరఫరాల శాఖ, ఇండియన్ బ్యాంక్ తదితర సంబంధిత శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ప్రత్యేక అధికారి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ తులసి, హౌసింగ పీడీ పద్మనాభం, సోషల్ వెల్ఫేర్ డీడీ రాజ్యలక్ష్మీ, డీపీఓ లక్ష్మి, డీఎస్ఓ శంకరన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ, పశుసంవర్ధక శాఖ అధికారి ప్రభాకర్, ఎల్‌డీఎం హరీష్, రోగ్యశ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ సుదర్శన్, డీపీఆర్‌సీ కో ఆర్డినేటర్ షణ్ముగం, తహసీల్దార్ సుశీలమ్మ, ఎంపీడీఓ నాగరాజు పాల్గొన్నారు.